


# వెన్నెల్లో కన్నెపిల్ల

తిరుమల శ్రీ

హఠాత్తుగా మెలకువ వచ్చి ంది నాకు.

చేతికున్న టైమెక్స్ పది గంట లు చూపుతోంది.

వెన్నెలను ఈనిని ఆకాశం తె గా మెరుస్తోంది.

ప్రకృతికాంత వెండి జలతారు మేలిముసు గును కప్పుకుంది. పరిసరాలు తెల్లగా, చల్లగా వున్నాయి.

ఆరోజు సాయంత్రమే నా మిత్రుడు ప్ర కాశరావు ఇంటికి చుట్టపు చూపుగా వచ్చాను నేను. ఊరి చివర కాలువగట్టున వున్న అతి కొద్ది ఇళ్ల వాడిదీ ఒకటి. ఓ పక్క నిర్మల ప్రశాంతం పారే కాలువ. మరో పక్క గంభీరముద్ర వ్యాపించి వున్న చింత తోపూ. ఫల సము యంతో నిండివున్న మామిడితోటా. వాటి నడుమ రెడ్ రూబీల నా మిత్రుడి పెంకుటిల్లు.

రాత్రి భోజనాలు కాగానే ఇంటి వెనుక ఆరుబయట మంచాలు వేసుకుని చాలా సేపు పిచ్చాపాటీ మా డుకుంటూ, అలాగే నిద్రపోయాము.

ఇప్పుడు హఠాత్తుగా మెలకు వచ్చింది న . పక్క మంచం మీద ప్రకాశరావు గుర్రుపెట్టి నిద్రపోతున్నాడు. వా గురకకే నాకు మెలకువ వచ్చుంటుంది.

కాలువమీంచి వీస్తున్న చల్లటిగాలి శరీరాని నేదదీరుస్తోంది. పుచ్చ పువ్వుల్లాంటి వెన్నెల మేనికి చందనపు లేపనం స్తోంది. వాతావరణం ఆహ్లాదకరంగా వుంది. ఎక్కణ్ణుంచో సంపెంగల వాసనలు మత్తెక్కి స్తున్నాయి.

ఆ చల్లటి, తెల్లటి వెన్నెలలో... అందమైన పరిసరాలలో ఓసారి తిరిగి రావాలన్న పిచ్చి కోర్కె ఉదయించింది నా హైదరాబాద్ వంటి నగరాలలో ఫాస్ట్‌లైఫ్‌కి అంకితమయిపోయిన నా టీవాళ్లకు అటువంటి అదృష్టం ఎప్పుడోగాని అబ్బదు. లైఫులో అది గ లగ్జరీ అనే చెప్పాలి. పట్టణాలలో వృధా అయిపోయే వెన్నెల పల్లెల్ ట్టం కట్టుకుని రాజ్యమేలుతుంటుంది.

పక్క మీంచి లేచి కాలువ వొడ్డుకు దారితీ ను. జగమంతా నిద్రా దేవి చల్లటి వొడిలో సేదదీరుతూన్న కారణంగ అంతటా నిర్మాను ష్యంగా, నిశ్శబ్దంగా వుంది. నా అడుగుల చప్పు డుకు కాబోలు రోడ్డు పక్కన పడుకున్న కుక్కపిల్ల లేచి నిలుచుం అరవబోయింది కాస్త, ఏమనుకుందో చిన్నగా తోకాడిస్తూ నావెనుకే నడిచింది.

వెన్నెల కాంతులతో తెల్లగా మెరుస్తోంది లువ. శీతల పవనాలు పరామర్శి స్తూంటే ప్రశాంతంగా సాగుతున్నాయి జలాలు.

ఒడ్డున ఇసుకలో కూర్చుని కాలువవైపే చ స్తూం డిపోయాను నేను. దానిని చూస్తూంటే ఏదో పుకత పుట్టుకొస్తోంది నాలో. కాని, దురదృష్టవశాత్తు న కవిని కాను, ఆ అనుభూతిని వర్ణించేందుకు. యితనీ కాను- ఆ మధురస్మృతిని కాగితంపైన పెట్టడాని

ప్రకృతి పారవశ్యంలో మునిగిపోయి చిన్న చి గులకరాళ్లను నీటిలోకి విసురుతూ, అవి నీటిని పరామర్శిస్తూన్న చప్పు ఎంజాయ్ చేస్తూ వుండి పోయాను.

కాసేపటికి లేచి తిరుగుముఖం పట్టాను.. అంత వరకు నాకు చేరువలోనే పడుకుని వున్న కుక్క పిల్ల కూడా లేచి నన్ను అనుసరించింది. అది నాకు కంపెనీ ఇస్తోందో, కాపలా కాస్తోందో అర్థం కాక నవ్వొచ్చింది నాకు.

నేను ఇంటి వైపు నడుస్తూంటే రోడ్డు మీదే ఆగిపోయి కొన్ని క్షణాలు నన్ను చూసింది. మళ్లీ ఏమనుకుందో, వెళ్లి తన యధాస్థానంలో పడుకుంది.

అప్పుడే పక్క మీదకు చేరాలనిపించలేదు నాకు. అరుదుగా లభించిన ఆ సదవకాశాన్ని సద్వినియోగించుకోవాలనీ, ఆ సుందర ప్రకృతిని తనివితీరా అనుభవించాలని నిశ్చయించుకున్నాను.

మామిడితోటలోకి నడిచాను.

అదిగో, అప్పుడే వినిపించింది నాకు - గజ్జెల చ...డు!

ఎవరో నర్తకీమణి అందంగా అడుగులు వేస్...స్తున్నట్లు లయబద్ధంగా ఆ మువ్వల సవ్వడి!

ఆ వేళలో..?!

నేను ఆశ్చర్యపోతుండగా నా అడుగులు నా అను...మతి లేకుండానే అటువైపు వేశాయి.

ఆమె..!?

వెన్నెల్లో కన్నెపిల్ల..!!

వెన్నెల మడుగులో అడుగులు వేస్తున్నట్లు...

రాయంచలా నడుస్తోందామె. కాళ్లకున్న మువ్వల ప...ట్టాలు సంగీత ధ్వనులు చేస్తుంటే.

అప్సరసలను తలదన్నే అందం కాదామెది. కాని మళ్లీ మళ్లీ చూడాలనిపించే ఆకర్షణ ఆమె సొత్తు. అణువణువునా యవ్వనం తొణికిసలా...డుతూంటే..పరువపు పొంగులు పొడ సూపుతున్న లావణ్యమైన శరీరం.

చల్లగాలికి సన్నగా కదులుతూ, వెన్నెలతో పోటీ ప...డుతున్న తెల్లటి చీరె, జాకెట్టూ..విర బోసుకున్న నల్లటి పొడవైన కురులూ..వెన్నెల కాంతిలో ఆమె రూపం స్పష్టంగా కనిపిస్తోంది నాకు.

ఆమెను అనుసరించాను నేను సవ్వడి చేయకుం...డా..మామిడితోట దాటి చింత తోపులో ప్రవేశించిందామె.

అంతలో హఠాత్తుగా ఓ యువకుడు ప్రత్యక్షమ...య్యాడక్కడ!

ఎలా వచ్చాడో! ఎక్కణ్ణుంచి వచ్చాడో??

ఆమె వైపు నడిచాడు-

ఆమె కూడా అతనివైపు అడుగులు వేసింది.

ఆర్తిగా కౌగలించుకున్నారిద్దరూ.

అతని కౌగిట్లో గువ్వలా ఇమిడిపోయిందామె.

బలమైన తన బాహువల్లరిలో ఆమెను బంధించా...డతను.

సన్నగావున్నా దృఢమైన శరీరం..ఎత్తయిన విగ్రహం..అతని వొంటిపైన వున్నవీ పాలమీగడ లాంటి తెల్లటి పుడుపులే!

ఎవరతను..?!

ఆమెను బాహువులలో పొదివి పట్టుకుని చేరువలోనున్న పొదరింటి వైపు నడిపించుకు వెళ్లాడతను.

ఎవరా జంట?..ఆ వేళప్పుడు...చింతతోపులో..

నాలో కుతూహలం రేగింది. దాపున వున్న చెట్టువెనుక నక్కి వారి ప్రతి కదలికనూ గమనించసాగాను.

పొదరింటిలో దూరినా, వెన్నెలలో స్పష్టంగా కనిపిస్తున్నాయి వారి చేష్టలు.

తమకంతో ఒకరినొకరు గాఢంగా కౌగలించుకుని ముద్దులు పెట్టుకుంటున్నారు వాళ్లు. చేతులతో ఆమె వదనాన్ని పట్టి తనివితీరా ముద్దులు పెడుతున్నాడు అతను. నుదురు...కన్నులు...చెవులు...చెక్కిళ్లు..కంఠం..ఒక్కటీ విడిచి పెట్టకుండా ఆమె ముఖమంతా పెదవులతో తడి చేసేస్తున్నాడు. ముఖమంతా చుంబనాలతో ముంచెత్తుతున్నాడు. అతను తన పెదవులను ఆమె అధరాలకు అతికించి అమృతాన్ని గ్రోలుతుంటే-తామర తూండ్ల వంటి తన చేతులను అతని వీపుచుట్టూ పెనవేసి గాఢంగా అతన్ని తన హృదయానికి హత్తుకుంటోందామె.

ఆమె శరీర లావణ్యాన్ని సున్నితంగా చేతులతో నిమురుతూ దేహమంతా తడుముతూ క్రమంగా ఆమె పిరుదులపైకి చేతులు జార్చాడతను. ఆమె జఘన సంపదను తన శరీరానికి హత్తుకున్నాడు సుతిమెత్తగా.


అతని చర్యలకు పరవశం చెందుతూ అతని మెడ చుట్టూ చేతులు చుట్టేసి అరమోడ్పు కన్నులతో అతనికి అంటుకుపోయిందామె. తన శరీరం అతనికి అతుక్కుపోతే..అతని చేతులు తన పిరుదులపైన నర్తిస్తుంటే..కుడికాలు పైకెత్తి అతని నడుముకు పెనవేసిందామె. ఆమె పిరుదుల పైన తన పట్టును బిగించాడతను. ఆమె చుబుకానికి అతను తన గడ్డం ఆనించితే, ఒకరి కనులలోకి మరొకరు మత్తుగా, గమ్మత్తుగా చూస్తుండిపోయారు.

ఆ భంగిమ చూడముచ్చటగా అనిపించింది నాకు. అజంతా, ఎల్లోరాల శిల్పకళాసృష్టి స్పష్టంగా కనిపించింది వారి కలయికలో.

కొద్ది క్షణాల అనంతరం భంగిమ మారిపోయింది..ఆమె నిటారుగా నిలుచుంటే, అతని చేతులు ఆమెను తన వక్షానికి గాఢంగా హత్తుకున్నాయి. ఆమె తలను విల్లులా వెనక్కి వొరగా వంచి తన్మయంతో కన్నులు మూసుకుంది. వాత్స్యాయనుడికి సయితం మెళకువలు నేర్పే ఆ శృంగార భంగిమలు..వారి రసాస్వాదనలు..సరస సల్లాపాలు..భాషలకందని ప్రేమ పరిష్వంగనలూ..తమకంతో నిండిన పరస్పర చూపణలూ..కామక్రీడలూ...తిలకిస్తూంటే ఆ యువజంటపైన కించిత్తు అసూయ కలిగింది నాకు. అంతటి చల్లటి వెన్నెల లేపనంలో కూడా నా వొళ్లు వేడెక్కిపోతోంది.

చూస్తుండగానే ఆమె శరీరం మీది పుడుపులు ఒక్కొక్కటే వొలవ నారంభించాడతడు. లజ్జతో అవనత వదనయై అరమోడ్పు కనులతో అతన్ని అంటుకుపోతోందే తప్ప అభ్యంతరం తెలపడం లేదామె. తుదకు లంగా, బ్రాసరీలతో నిలిచింది. పెనవేసుకున్న సిగ్గుతో దోసిళ్లలో ముఖం దాచుకుంది.

## కలవరపరిచే కొవ్వొత్తు...ఖ




నేటి...షన్
యుగంలో...కర
కాల ఫ్యా...స్లు,
ఎన్నెన్నో...త్తర
కాల కా...లు
వస్తున్నా...ు-
ఆ...సం,
ఆశ్చర్య...కలి
గిస్తూ...టి
కోవకు చె...వే



కొవ్వొత్తుల తయారైన ఈ సుందరమైన కళాకృతులు!
ప్రేయ...సియులు ఒకరికొకరు
వీటిని బహూ...కరించుకోవడం ఎప్పటికీ
ఓ తీపి...గుర్తుగా మిగిలిపోతుంది!
ప్రేమలో...మునకలవుతున్న మీ
ఫ్రెండ్స్‌కి...ఈ కొవ్వొత్తుల గమ్మత్తు...ను గురించి చెప్పండి.





-కొడిమెల

తన ఒంటిమీద దుస్తులు కూడా జారిపోవడం అర్ధ నగ్నంగా నిలిచాడతడు.

ఆ యువకుడు ఆమెను కౌగలించుకుని అ గే నెమ్మదిగా నేలపై నున్న ఆకులు, పూతీగెల పాన్పుపైన చేర్చి మృదువుగా పరుండబె డు.

జరుగనున్న శృంగార క్రీడకు ఎదురు చూస యవ్వన సంపద ఎగిసిపడుతూంటే కన్నులను అరమోడ్చిందా యువతి.

ఆమె వదన బింబాన్ని చుంబిస్తూ.. అధరామృ న్ని గ్రోలుతూ.. మెల్లగా ఆమెను ఆక్ర మించుకున్నాడతను. చిరుగాలి సోకి అలజడికి గు న లతలు సన్నగా కంపిస్తూ అతన్ని అల్లుకుపోయిందామె.

చటుక్కున చూపులు మరల్చుకున్నాను నేను. అటు పిమ్మట జరగబోయేదేమిటో వూహకందనిది కాదు. అందరూ అనుభవించే ఆ ష్టి కార్యపు మధురిమలను, దివ్యాను భూతులను వారికే దక్కనివ్వాలి. అదో ప్రేమ కా ! కామరసక్రీడ! ఆ దృశ్య కావ్యాన్ని మూడో మనిషి పంచుకోవాలనుకోవడం అసమంజ , అవివేకం..

వారి మన్మథ సామ్రాజ్యానికి దూరంగా జరిగా నేను. వెనక్కి ఇంకా మళ్లాలనిపించ లేదు. ఓ చెట్టు క్రింద చతికిలబడ్డాను.

చల్లగాలికి పరవశంతో చిన్నగా తలలు వూపు ప్రకృతి కాంతకు వింజామరలు పడు తున్నాయి చింత చెట్లు. వెన్నెల దుప్పటి కప్పుకు ఆ చింతతోపు వింత సోయగాలను ఆస్వాదిస్తూ వుండిపోయాను.

కొన్ని అమృతఘడియల అనంతరం-పొదరిం నుంచి సన్నగా ఏడ్పు వినరావడంతో వులిక్కిపడ్డాను నేను.

కంగారుగా లేచి అటువైపు నడిచాను.

పొదరింటి ముందు నిలుచుని వుంది ఆ జం అతని వక్షంపైన తల పెట్టుకుని వెక్కి వెక్కి ఏడుస్తోందామె. ఆమెను వోదార్చుతున్నట్లు ఆ ముంగురులను సవరిస్తూ ముద్దులు పెట్టుకుంటున్నాడతను.

నా అడుగుల చప్పుడు వినిపించింది కాబోలు. వులిక్కిపడి విడిపోయారు వాళ్లు. క్షణా లలో అదృశ్యమయిపోయారు. నేను ఎంత వెతికినా కనిపించలేదు. చిత్రంగా ఆమె కాలి మువ్వల సవ్వడి కూడా వినరాలేదు.

..ఎవరా యువజంట? ఆకస్మాత్తుగా ఎలా గాలి కలిసిపోయారు?

హఠాత్తుగా ఏదో స్ఫురించింది నాకు. భయం వొళ్లు జలదరించింది.

చింతతోపుల్లో దయ్యాలుంటాయంటారు. పై ఆ యువతీ యువకులు ఇద్దరూ తెల్లటి దుస్తుల్లో వున్నారు. ఆమె జుత్తు విరబోసుకు వుంది. చూస్తూండగానే అదృశ్యమయి పోయారిద్దరూ!

వారు-దయ్యాలు కాదుగదా?

చిన్నప్పట్నుంచీ ఆలకించిన, చదివిన దయ్యా కథలన్నీ ఒక్కుమ్మడిగా నా బుర్రలో దాడి చేసాయి. శరీరంలో వొణుకు ఆరంభమయి . గుండెదడ హెచ్చింది. మనసులో ఆంజనేయ దండకం మొదలయింది. మంచం దగ్గ కు ఎలా వచ్చిపడ్డానో నాకే తెలియదు.


★★★

వేకువ ఝామున చెంబులు చేత పట్టుకుని చిం తోపులోకి వెళుతూంటే రాత్రి సంఘ టన కళ్లకు కట్టినట్లయింది నాకు. గుండె గతు క్కుమంది. ఉండబట్టలేక "చింత తోపుల్లో దయ్యాలుంటాయంటారు. నిజమేనట్రా?" అనడిగాను ప్రకాశరావుని.

"నిజమేనంటారు" అన్నాడు వాడు.

"మైగాడ్! ఎంత ప్రమాదం తప్పింది!" అనుకున్నాను మదిలోనే.

తరువాత స్నానానికి కాలువ దగ్గరకు వెళ్లా మిద్దరమూ.. గతరాత్రి చూసిన ప్రశాంతతకు భిన్నంగా అత్యంత సందడిగా వుందక్కడ. దంత ధావనం చేసేవాళ్లూ.. స్నానాలు చేసే వాళ్లూ.. బట్టలు వుతుక్కునే వాళ్లూను. కాలువలో నీటి ప్రవాహపు వొరవడి కూడా హెచ్చినట్లనిపించింది.




నీలాటి రేవులో ఆడంగులు బిందెలతో మంచినీళ్లు ముంచుకు వెళుతున్నారు.

టవలు కట్టుకుని నీళ్లలోకి దిగుతున్న నా చూపులు, నీళ్ల బిందెను చంకను పెట్టుకుని గట్టుమీదికెక్కుతూన్న ఆ యువతి మీద పడ్డాయి.

ఉలిక్కిపడ్డాను.

రాత్రి చింతతోపులో నేను చూసిన యువతి... 'ఆడ దయ్యం'.. ఆమే!?

అప్రతిభుడనయిన నేను అయోమయంగా ఆమె వంకే చూస్తూ నిలుచుండిపోతే, ప్రకా శరావు నా భుజం తట్టాడు.

"ఏమిట్రా? ఏమయింది? ఏమిటా వెర్రి చూపులు?" అంటూ.

తేరుకుని "ప్రకాశం! రాత్రి నాకు చింత తోపులో దయ్యం కనిపించింది" అన్నాను మెల్లగా.

"ఆ?" నిర్ఘాంతపోయాడు వాడు.

"ఔను. ఆ దయ్యం ఇప్పుడు నీలాటిరేవు దగ్గర ప్రత్యక్షమయింది!" అన్నాను.

అయోమయంగా చూశాడు వాడు.

ఆ అమ్మాయిని చూపించాను వాడికి.

"ఆ పిల్ల దయ్యమేమిటి, నీ బొంద? మావూరి పూజారిగారమ్మాయి" అన్నాడు నవ్వుతూ.

ఈసారి ఆశ్చర్యపోవడం నా వంతయింది. రాత్రి చూసిన సంఘటనను వివరించాను వాడికి.

"గుళ్లో పూజలు జరిపించే ఓ నిష్ఠాగరిష్ఠుడి కూతురయి వుండీ, ఆ పాడు బుద్ధేమిటి ఈ పిల్లకు?" అన్నాను విస్మయంతో.

ప్రకాశరావు చిన్నగా నిట్టూర్చి, "పొరబడుతున్నావురా. ఈ అమ్మాయి నువ్వు వూహిస్తు న్నట్లు చెడ్డది కాదు. నిప్పులాంటి పిల్ల" అన్నాడు.

"మరి రాత్రి ఆ యువకుడితో అలా..?!" తెల్లబోయాను నేను.

"నువ్వు రాత్రి చూసిన యువకుడు మరెవరో కాదు.. ఆ పిల్ల భర్తే!"

"ఆ..?!" నమ్మలేకపోయాను నేను. "ఆమెకు పెళ్లయిందా?"

"ఔనా. పూజారి కూతురికి కాలవ అవతలున్న అగ్రహారంలోని కుర్రాడితో వివాహ మయి ఏడాదయింది. కాని, కోరిన కట్నం ఇవ్వలేదన్న కారణంగా ఆ కుర్రాడి తండ్రి కోడల్ని కాపురానికి రానివ్వడం లేదు. ఎవరెన్ని విధాలుగా చెప్పినా వాడిగట్టులో లక్ష రూపా యలు మూటగట్టుకుని తప్ప తన ఇంట అడుగుపెట్టడానికి వీల్లేదని శాసించాడు" ప్రకాశ రావు చెప్పుకుపోతూంటే, బొమ్మలా వింటుండిపోయాను నేను.

"గుడి పూజారికి లక్ష రూపాయలు ఎక్కణ్నుంచి వస్తాయి? ఫలితంగా పెళ్లయినప్ప ట్నుంచీ పుట్టింట్లోనే వుండిపోయింది అమ్మాయి"

"పాపం, అలాగా?" జాలి వేసింది నాకు.

"ఆ పిల్ల భర్త మంచివాడే. కాని, తండ్రికి ఎదురు చెప్పలేడు. అలాగని భార్యనూ వదు లుకోలేడు. అందుకే ఆ సమస్యకో పరిష్కారం దొరికే వరకూ అవకాశం దొరికినపుడల్లా అలా చింతతోపులో రహస్యంగా భార్యను కలుసుకుంటుంటాడని వినికిడి" ముగించాడు ప్రకాశ రావు

"మగపుట్టుక పుట్టి ఆ ముసుగులో గుద్దులాట ఎన్నాళ్లు?" అన్నాను.

"కొన్నాళ్లేలే. ఆ అబ్బాయికి ఈమధ్యనే టౌనులో వుద్యోగమొచ్చింది. వెళ్లి జాయినవ గానే తండ్రిని ఎదిరించయినా పెళ్లాన్ని కాపు రానికి తీసుకు వెళతాడట."

చిన్నగా నిట్టూర్చాను నేను. ఆ క్షణంలో నా కళ్ల ముందు చింత తోపులోని 'దయ్యాలు' కాదు- దేశంలో వ్యాపించి వున్న కట్నపిశాచి నిలువెత్తున నిలుచుంది.

★